# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 12-02-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. మానవాళి శ్రేయస్సు దృష్ట్యా కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం ప్రపంచంలో అన్ని దేశాలకూ అందుబాటులోకి రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్షించారు.

2. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు వాట్స్ అప్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రభుత్వ సేవలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు.

3. రాజకీయాలకు అతీతంగ తెలంగాణాలో షెడ్యూల్డ్ ఉప కులాల వర్గీకరణ జరుగుతుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

4. వేసవి దృష్ట్యా తెలంగాణాలో విద్యుత్ కొరత లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

5. ఈ రోజు జాతీయ ఉత్పాదకత దినోత్సవం నిర్వహిస్తున్నారు.

==========================

ప్రపంచ వ్యాప్తంగా మానవాళి శ్రేయస్సు కోసం కృత్రిమ మేధస్సు పరిజ్ఞానాన్ని అన్ని దేశాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

పారిస్ వేదికగా నిన్న జరిగిన “కృత్రిమ మేధస్సు కార్యాచరణ సంఘం” సమావేశంలో సహాధ్యక్షునిగా ఆయన పాల్గొన్న మాట్లాడుతూ .... కృత్రిమ మేధస్సు విషయంలో అన్ని దేశాలు ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కృత్రిమ మేధ పరిజ్ఞానం వల్ల ఉద్యోగాలు కోల్పోతామని అనడం సరికాదని ..., పని ఎప్పుడూ ఉంటుందని ...., పని చేసే విధానంలోనే మార్పులు వస్తాయని అన్నారు. ఉద్యోగాలలో నైపుణ్యం పెంచుకునే వారికి ఉన్నతావకాశాలు ఎప్పుడూ ఉంటాయని నరేంద్రమోదీ పేర్కొంటూ....

,.వాయిస్.. 40 సెకన్లు

-------------------------

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు వాట్స్ అప్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రభుత్వ సేవలు అందించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో నిన్న జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .... ప్రస్తుతం వాట్స్ అప్ ద్వారా అందజేస్తున్న

సేవల సంఖ్యను పెంచాలని దిశా నిర్దేశం చేశారు. ఇప్పుడు అందజేస్తున్న 161 సేవలను వచ్చే 45 రోజులలో అయిదు వందలకు పెంచాలని ముఖ్యమంత్రి సూచిస్తూ..

..వాయిస్..30 సెకన్లు

---

తెలంగాణాలో షెడ్యూల్డ్ ఉప కులాల వర్గీకరణ అంశంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాదులో నిన్న తనను కలుసుకున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగకు ఆయన ఈ మేరకు హామీ ఇచ్చారు. మాదిగ ..., మాదిగ ఉప కులాలకు మేలు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, ఈ అంశంపై మంత్రివర్గ ఉప సంఘం ..., న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి అధ్యయనం చేయించామని ..., నివేదిక అందుకున్న వెంటనే అసెంబ్లీలో ప్రవేశ పెట్టామని వివరించారు.

---

జె. ఈ. ఈ. మెయిన్ 2025 ఫలితాలు నిన్న విడుదలయ్యాయి. ఈ నెల 10వ తేదీన తుది కీ విడుదల చేసిన అధికారులు తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో నిన్న ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాలలో 14 మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుత్తికొండ సాయి మనోజ్ఞ ..., తెలంగాణా రాష్ట్రానికి చెందిన బనిబ్రత మాజీ ఉండడం విశేషం. ఎన్.ఐ.టి.లు ..., ట్రిపుల్ ఐ.టి. లలో బి.ఈ...., బి.టెక్. కోర్సులలో ప్రవేశాలకు జనవరిలో పరీక్షలు జరిగాయి. దేశ వ్యాప్తంగా 12 లక్షల 58 వేల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.

---

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి 11 వేల కోట్ల రూపాయల మేర రుణ మంజూరు పత్రాలను రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ–సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబుకు హడ్కో అధికారులు నిన్న అందజేశారు. రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు చేయాలని ముంబైలో జరిగిన పాలక మండలి సమావేశం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ పత్రాలను అందజేశారు. నాలుగు నెలలలోగా రుణ ఒప్పందం వ్యవహారాలను పూర్తి చేసుకోవాలని సి.ఆర్. డి. ఎ. కు హడ్కో అధికారులు సూచించారు.

---

తెలంగాణాలో రానున్న వేసవిలో ప్రజలకు విద్యుత్ కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి... విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగంపై హైదరాబాదులో నిన్న ఆయన విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవిలో ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగాలని స్పష్టం చేశారు. ఇందుకు విద్యుత్ శాఖకు అవసరమైన నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రామగుండం ఎన్.టి.పి.సి. రెండవ దశలో 2 వేల 4 వందల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ధర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాన్ని త్వరిత గతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను భట్టి విక్రమార్క ఆదేశించారు.

---

దేశాభివృద్ధికి కీలకమైన వస్తు ఉత్పాదక శక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో ఈరోజు జాతీయ ఉత్పాదకత దినోత్సవం నిర్వహిస్తున్నారు. 1958వ సంవత్సరం ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ ఉత్పాదకత మండలి ఏర్పాటైన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఇదే రోజు ఈ కార్యక్రమం జరుగుతోంది. ఉత్పాదకత సామర్థ్యాన్ని …, వస్తు నాణ్యతా స్పృహను పెంపొందించడమే ఈ కార్యక్రమ నిర్వహణలోని ప్రధాన ఉద్దేశ్యం. దేశ ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో వృద్ధిని ప్రోత్సహించేందుకు జాతీయ ఉత్పాదకత మండలి ఏర్పాటైంది. “ఆలోచనల నుండి ప్రభావం చేసే వరకు …, స్టార్ట్ అప్‌ల కోసం మేధో సంపత్తిని రక్షించడం” అన్న ఇతివృత్తంతో ఈ ఏడాది జాతీయ ఉత్పాదకత దినోత్సవం నిర్వహిస్తున్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల జీవన ప్రమాణాల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాలలో 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. పాడేరులో గిరిజనుల ఆందోళన నేపథ్యంలో ఆయన ఈ మేరకు హామీ ఇస్తూ …. గిరిజన జాతుల అస్తిత్వాన్ని కాపాడమంటే భారతీయ సంస్కృతిని కాపాడమేనని అన్నారు. గిరిజనుల సంక్షేమం …, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని చంద్ర బాబు నాయుడు స్పష్టం చేశారు..

---------------------------

వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గుంటూరు జిల్లా తాడేపల్లిలో నిన్న ఆ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు …, పార్టీ పటిష్టత … జగన్ మోహన్ రెడ్డి జిల్లాల పర్యటన తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు పార్టీ అధికార ప్రతినిధి తెలియజేశారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈరోజు నిర్వహించవలసిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను యధావిధిగా కొనసాగిస్తామని జిల్లా కలెక్ట ఏ. ఎస్. దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 11వ తేదీన రద్దు చేసిన ప్రాక్టికల్ పరీక్షను తిరిగి ఎప్పుడు నిర్వహించేది ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ……

…..వాయిస్…. 35 సెకన్లు….

=====================